# <u>పత్రికా ప్రకటన</u>

తేది.03-02-2017.

## <u>మోటారు కారు మరియు మోటారు సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడే నలుగురు నిందితులు మరియు ఇద్దరు జ్యూవనైల్స్ అరెస్టు</u>

***సుమారు రూ. రూ.10,70,000/-ల లక్షల విలువగల, 13 మోటారు సైకిళ్ళు మరియు ఒక కారు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.03.02.2017న సిసిఎస్ పోలీసులు వివిధ ప్రదేశాలలో వాహన తనిఖీలను నిర్వహించే క్రమంలో సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో అనుమానాస్పదంగా మోటారు సైకిళ్ళపై సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను, ఒన్‌టౌన్ పరిధిలోని వినాయక టెంపుల్ సమీపంలో ఒక వ్యక్తిని మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి కనకదుర్గ వారధి వద్ద అనుమానాస్పదంగా సంచరించే మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఆరుగురు వ్యక్తులు వేరు వేరుగా పార్కింగ్ ప్రదేశాలు మరియు ఇళ్ళముందు నిలిపి ఉంచిన మోటారు సైకిళ్ళను మారుతాళాలు ఉపయోగించి దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడవడంతో ఆరుగురుని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ. 10,70,000/-ల విలువైన 13 మోటారు సైకిళ్ళు మరియు ఒక కారును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>మోటారు కారు మరియు మోటారు సైకిళ్ళు దొంగిలించే నిందితుడు :</u>**

గుంటూరు, సంగడిగుంటకు చెందిన చాగంటి పవన్‌తిరుమలేశ్ (19) గతంలో హోటల్‌లో పని చేసి మానేశాడు. చెడు వ్యసనాలకు అలవాటుపడిన పవన్ సులబంగా డబ్బు సంపాదించి విలాసవంతంగా జీవించాలనుకుని అందుకు మోటారు వాహనాల చోరీలను మార్గంగా ఎంచుకున్నాడు. గతంలో 2015 సం॥లో విజయవాడ, పటమట పోలీస్ స్టేషన్‌లో కారు దొంగతనం కేసులో నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. తరువాత జనవరి 2017వ సంత్సరంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధి నందు పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో మాహానాడు రోడ్డు మస్తాన్ మోటర్ కార్ రిపేరింగ్ షెడ్ నుండి షేక్ మస్తాన్‌కు చెందిన కారును దొంగిలించి పారిపోయాడు. అలాగే జనవరి 11న కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని విజయా బార్ వద్ద పార్కింగ్ ప్లేస్‌లో ఉన్న అడపా వేణుగోపాల్‌కు చెందిన మొటారు సైకిల్‌ను దొంగిలించాడు. అంతేకాకుండా 2016వ సంవత్సరంలో మే నెలలో మాచవరం గవర్నమెంటు ఆసుపత్రి ఏరియాలో షేక్ నాగుల్‌మీరాకు చెందిన బండిని, సెప్టెంబరు నెలలో పటమట రైతుబజారు సమీపంలో పార్కింగ్ చేసి ఉన్న వంగమూడి శంకరరావుకు చెందిన మొటారు సైకిల్‌ను దొంగిలించాడు. అక్టోబర్ నెలలో సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐనాక్స్ సమీపంలో లింగంపల్లి సుదారాణికి చెందిన మొటారు సైకిల్‌ను దొంగిలించాడు. మొత్తం 5 నెలల కాలంలో వివిధ ప్రదేశాలలో 4 మోటారు సైకిళ్ళను మరియు ఒక కారును మారుతాళాలు ఉపయోగించి చోరీ చేయడం జరిగింది.

ది.03.02.2017న సి.సి.యస్ పోలీసులు వారధి సమీపంలో అనుమానంగా తిరుగుతున్న పవన్‌తిరుమలేశ్‌ను అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి, అతను వివిధ ప్రదేశాల్లో దాచి ఉంచిన సుమారు రూ. 8.73 లక్షల విలువైన 4 మోటారు సైకిళ్ళు మరియు ఒక టాటా సఫారి కారును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>మోటారు సైకిళ్ళను దొంగిలించే పాత నిందితుడు అరెస్టు :</u>**

విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టినగర్‌కు చెందిన కొల్లి యర్రయ్య (36) కూలిపనులు చేసుకుంటుంటాడు. ఆ సమయంలో జల్సాలలకు అలవాటుపడి మొటారు సైకిళ్ళను దొంగిలించడం వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం చేసేవాడు. ఈ క్రమంలోనే గతంలో రెండు సార్లు జైలుకు

***(మిగతా 2వ పేజీలో ...)***

వెళ్ళినాడు. తరువాత జైలు నుండి వచ్చిన తరువాత కూడా తన జల్సాలకోసం దొంగతనాలు చేస్తున్నాడు. 2016వ సంవత్సరం అక్టోబర్ నెలలో ఒన్‌టౌన్ పూలబావి వీధిలో తనఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రాకేష్ కుమార్‌కు చెందిన మోటారు సైకిల్‌ను దొంగిలించాడు. డిసెంబర్ నెలో పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో రామవరప్పాడు రింగ్ సమీపంలో పార్క్ చేసి ఉన్న తోగురు ప్రభాకర్‌కు చెందిన మోటారు సైకిల్‌ను దొంగిలించాడు.

2017 జనవరిలో గవర్నర్ పేట పరిధిలో తన ఇంటిలో పార్క్ చేసి ఉన్న తరుణ్ కుమార్ జైన్‌కు చెందిన మోటారు సైకిల్‌ను దొంగిలించినాడు. ఈ క్రమంలో వాటిల్లోని ఒక మొటారు సైకిల్‌ను అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనే ఉద్దేశంతో ది.03.02.2017న ఒన్‌టౌన్ వినాయకటెంపుల్ వద్దకు రాగా అక్కడ సి.సి.యస్ పోలీసు వారి వాహనతనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి సుమారు రూ.70 వేల రూపాయల విలువైన మూడు మొటారు సైకిళ్ళను స్వాధీనం చెసుకుని అతన్ని అరెస్టు చేయడం జరిగింది.

<u>**మోటారు వాహనాల చోరీలకు పాల్పడే ఇద్దరు నిందితులు మరియు ఇద్దరు జ్యూవనైల్స్:**</u>

విజయవాడ సూర్యారావుపేటకు చెందిన రాయపాటి ధనరాజ్ (19), పసుపాటి దేవరాజ్ (19) మరియు అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు జువనైల్స్ ఒకే ప్రాంతంలో ఉండటం వలన నలుగురు స్నేహితులయ్యారు. రోడ్లపై సంచరిస్తూ చెడు వ్యసనాలకు అలవాటుపడిన నలుగురు నిందితులు తేలిగ్గా డబ్బు సంపాదించి జల్సాలు చేయడానికి మోటారు సైకిళ్ళ చోరీలను ప్రారంభించారు. ఈ క్రమంలో నిందితులు నలుగురు కలిసి 2016 ఎప్రియల్ నెలలో సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని చాప్రాలవారి వీదిలో పార్క్ చేసి ఉన్న పమిడి మర్రి శ్రీనివస్ రాజకుమార్‌కు చెందిన మొటారు సైకిల్‌ను గమనించి ఇద్దరు వీది చివర నిలబడగా మిగిలిన ఇద్దరు మొటారు సైకిల్ వద్దకు వెళ్ళి దొంగిలించారు. మే నెలలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధి హెచ్.బి.కాలని, షారోన్ చర్చివద్ద చుట్టుగుళ్ళజోషఫ్ బండిని పార్క్ చేసి చర్చిలోపలకి వెల్లడం గమనించిన వీరు ఆ మొటారు సైకిల్‌ను దొంగిలించారు. తరువాత డిసెంబర్ నెలలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్లపూడి సమీపంలో పార్క్ చేసి ఉన్న చిన్నబోతుల అరుణ్ కుమార్ బండిని దొంగిలించారు.తరువాత అదే నెలలో అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవినగర్‌లో తన ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న కైతుపురం శ్రీనుకి చెందిన బండిని దొంగిలించారు.

2017 జనవరి నెలలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి, కొత్తురూ తాడేపల్లి గ్రామంలో ఇంటి ముందు పార్క్ చేసిన సూరా రవితేజకు చెందిన బైకును దొంగిలించారు. అంతేకాకుండా పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంగూరు సాయిగార్డెన్స్ వద్ద పార్క్ చేసి ఉన్న దేవరపల్లి కామేశ్వరరావుకు చెందిన బండిని దొంగిలించారు. ఈ నలుగురు కలిసి మొత్తం 6 మోటారు సైకిళ్ళను మారు తాళాలను ఉపయోగించి మోటారు సైకిళ్ళను దొంగిలించడం జరిగింది.

ఈ రోజు అనగా ది.03.2.2017న బి.ఆర్.టి.యస్ రోడ్డు సమీపంలో సి.సి.యస్ పోలీసుల వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఈ నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి సుమారు 1.29 లక్షల విలుకవైన 6 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

చోరీల నియంత్రణపై దృష్టి సారించిన సిసిఎస్ పోలీసులు ఈ రోజు అనగా ది.03.02.2017న విజయవాడ నగరంలోని పలు ప్రదేశాలలో వాహనాలు తనిఖీలను నిర్వహించారు. ఈ క్రమంలో వివిధ ప్రదేశాలైన కృష్ణలంక వారధి, ఒన్ టౌన్ వినాయక టెంపుల్, సత్యనారాయణపురం బి.ఆర్.టి.యస్ రోడ్డు సమీపంలలో ఆరుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని విచారించి నిందితులు వివిధ ప్రదేశాల్లో దాచి ఉంచిన సుమారు రూ.10,70,000/-ల విలువైన 13 మోటారు సైకిళ్ళు మరియు ఒక టాటా సఫారి కారును స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది. అందులోని ఇద్దరు జూవెనల్స్‌లను అరెస్టు చేసి జూవైనల్ హోంకు తరలించడం జరిగింది.

-- xx --